# ఆర్కేబీచ్‌లో సందర్శకుల సందడి

**● బీచ్‌కు పర్యటకుల తాకిడి ● పతంగులతో పిల్లలు, పెద్దల కేరింతలు**







( ఆంధ్రప్రభ - విశాఖపట్నం )

విశాఖ బీచ్ మురిసిపోయింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ ఇల్లలో వండుకుని.. వడ్డించుకొని..కక్కా ముక్కల తో కొందరు.. పిండి వంటల రుచుల లో ఇంకొందరు సందడి పండగ చేసుకుని మురిసిన వారంతా సాయంత్రానికి ఇదే పండగను బీచ్ కి తెచ్చేసారు. ఊర్ల నుండి తరలి వచ్చిన వారితో సాగర తీరం సందర్శకులతో నిండిపోయింది. బీచ్ తీరం మొత్తం గుంపులు గుంపులు గా ఫ్యామిలీలకు ఫ్యామిలీలు కదిలి తరలి రావడంతో సముద్రంలో అలలు రెండో వైపున జనం తప్పా ఇసుక కనిపించలేదు. మామిడి అల్లం తో చేసిన మూరీ మిక్స్చర్, అటుకుల మిక్స్చర్, కారం అద్దిన మామిడి కాయ ముక్కలు, అరటికాయ మిరపకాయ ముక్కలు అమ్మే చిన్ని టేబుల్ అమ్మకం దారులు.. వారు వెలిగించిన దీపాల వెలుగు జిలుగులులో బీచ్ తీరం తీర్థంను పోలింది. పిల్లలు ఇసుకలో ఆడుతుంటే.. పెద్దలు సముద్ర నీటిలో కాళ్ళు తడుపుతూ ఎగసిపడి వచ్చే కెరటాల శబ్దాలకు తీరం వైపుగా పరుగులు తీస్తుంటే వారిని చూసి పిల్లలు కేరింతలు కొడుతుండే సీన్ లు బుధవారం సాగర తీరంలో మురిపించింది. జన సముద్రంగా మారి పోయిన విశాఖ తీరం పండగలా.. పండగ తీర్థంలా కనిపించింది. మొక్కజొన్న పొత్తులు, వేపిన ఉడకబెట్టిన వేరు శెనగ కాయలూ పలుకులు, తోపుడు బండ్లు పై ఐస్ క్రీమ్ ఐస్ ఫ్రూట్ బండ్ల విక్రేతలు ముందుకూ వెనక్కీ కదల లేనంతగా కిక్కిరిసిన బీచ్ కే పండగొచ్చినట్లుగా మారి మురిపించింది.

# 1,434వ రోజుకు చేరుకున్న ఉక్కు దీక్షలు



కూర్మ న్న పాలెం,ఉక్కునగరం,జనవరి 15(ఆంధ్రప్రభ ): స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ కు వ్యతిరేకంగా కూర్మ న్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 1434 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో కోక్ ఓవెన్ , ఆర్.ఎం హెచ్ పి విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వీ.ఆర్ ఎస్ సర్క్యులర్ ను తెచ్చిందని విమర్శించారు . ఉక్కు కర్మాగారం లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించి కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టేందుకు కేంద్రం కుటిల ప్రయత్నాలను చేస్తోందని అన్నారు .ఉక్కు ఉద్యోగులకు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అన్నారు ఉక్కు యాజమాన్యం సక్రమంగా జీతాలు చెల్లించక పోవడం తో కార్మిక వర్గాల్లో తీవ్ర నిరాశ కలుగుతున్నదని ,ఉక్కు యాజమాన్యం తీరు మారక పోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ దీక్షల్లో స్టీల్ ఏ. ఐ టి యూ సి నాయకులు ఏ.మసేన్ రావు ,జె.రామ కృష్ణ ,తాండ్ర కనక రాజు, శివ రామ కృష్ణ ,జి. జయ , సోంబాబు, తుమ్మల శ్రీనివాస్ ,ఎం.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కులో వెంటనే జీతాల బకాయిలు చెల్లించాలి

## సీఐటీయూ నాయకుల అర్థనగ్న ప్రదర్శన




కూర్మన్నపాలెం, ఉక్కునగరం, జనవరి 15(ఆంధ్రప్రభ): విశాఖ స్టీల్ కార్మికులకు బకాయి పడ్డ 4 మాసాల జీతాలు చెల్లించడంలో ప్రభుత్వ, యాజమాన్యాలు తమ వైఖరి మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె. అయోధ్య రామ్ డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో కూర్మన్న పాలెం వద్ద తక్షణమే బకాయి జీతాలు చెల్లిం చాలనే ప్రధాన డిమాండ్ తో అర్థనగ్న ప్రదర్శన నిర్వహిం చారు. ధర్నాలో ప్రభుత్వ యాజమాన్య వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున నినదించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జె. అయోధ్య రామ్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండగ రోజు కూడా కార్మికులకు న్యాయంగా చెల్లించాల్సిన జీతాలు చెల్లించకుండా యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. గడచిన మాసంలో 2 వేల కోట్లు వ్యాపారం జరిగితే 380 కోట్ల రూపాయలను జి ఎస్ టి రూపంలో ప్రభుత్వాలకు చెల్లించామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాజమాన్యం విఆర్ఎస్ పేరుతో కార్మికులను తొలగించడానికే, కార్మికులకు జీతాలు చెల్లించకుండా వారి జీవన ప్రమాణాలను అత్యంత దయనీయస్థితికి తీసుకువచ్చి తమంతట తామే వదిలిపోయే విధంగా యాజమాన్యం కుట్ర చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ యాజమాన్యాల కుట్రలకు వ్యతిరేకంగా కార్మికవర్గాన్ని మరింత ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి మాట్లాడుతూ స్టీల్ సెక్రటరీ స్టీల్ ఉత్పత్తి పెరిగిందని కితాబులు ఇచ్చినా, యాజమాన్యం, ప్రభుత్వ ఆదేశాల పేరుతో కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉంది కాబట్టి ప్రభుత్వ పెద్దలు తమ జీతాలు ఎందుకు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర పాలకులు స్టీల్ యాజమాన్యాన్ని ప్రశ్నించి సకాలంలో స్టీల్ ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమ అయిన విశాఖ ఉక్కు కార్మికులకు జీతాలు చెల్లించకుంటే,ఇది రాష్ట్ర పెద్దలకు కనిపించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. దీనిపై స్థానిక పార్లమెంట్, శాసన సభ్యులు స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు నాయకులు ఎన్. రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు పెద్ద పండుగను ఘనంగా జరుపుకుంటున్నారని మంత్రి పార్థసారథి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర పాలకులు కేంద్రంపై ఒత్తిడి చేసి ఈ కర్మాగారాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, స్టీల్ సి ఎఫ్ టు యు నాయకులు శ్రీనివాస్, స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, తౌడన్న, కె గంగాధర్, కె.వి సత్యనారాయణ, మరిడయ్య, నీలకంఠం, దేముడు నాయుడు, జగ్గారావు, అప్పలరాజు, శ్రీనివాస్, మహేష్, కె. సత్యనారాయణ, నాగేశ్వరరావు, కె.బాలశౌరి, బిఎన్ మధుసూదన్, కెపి సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, కె ఆర్ కె.రాజు, రాజా, శ్రీనివాసరెడ్డి, డి.ఎస్.ఆర్.సి మూర్తి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# 2030నాటికి పసుపు ఎగుమతులు పెంపే లక్ష్యం

డాబాగార్డెన్స్,జనవరి15(ఆంధ్రప్రభ): దేశంలో కీలకమైన పసుపు కేంద్రాలలో ఒకటైన నిజామాబాద్లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లాంఛనంగా ప్రారంభించారు. కొత్త బోర్డు 2030 నాటికి పసుపు ఎగుమతులను ఒక బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్), ఆమ్వే ఇండియా ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పసుపు రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరిస్తూ..ప్రపంచ పసుపు మార్కెట్లో భారతదేశ స్థానాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక రోడ్మ్యాప్ను అందించారు. మేకింగ్ ఇండియా ది గ్లోబల్ హబ్ ఫర్ టర్మరిక్ పేరుతో సంయుక్త నివేదికను విడుదల చేశారు. భారతదేశంలో పసుపు ఉత్పత్తి 2023- 24లో 297,460 హెక్టార్లలో పసుపు సాగుచేసి 1,041, 730 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉంది. పసుపు ఉత్పత్తిని స్థిరంగా ఉంచడం, రైతులకు శక్తివంతమైన సాధనాలు అందించడం కోసం చర్యలు అవసరమని నివేదిక స్పష్టం చేసింది.

**CHANGE OF NAME**

I **SUSARAPU LAKSHMI GANAPATHI** ( Old Name) S/o DURGA PRASADA SHARMA, D/NO 5-7-28, KOTIVEEDHI, SRIKAKULAM TOWN, SRIKAKULAM. Change my Name from **SUSARAPU LAKSHMI GANAPATHI** (Old Name) to **SUSARAPU LAKSHMI GANAPATHI SHARMA** (New Name) hence forth I am being called as **SUSARAPU LAKSHMI GANAPATHI SHARMA** for all purposes.

# అంబికాబాగులో ఘనంగా గోవు పూజ



పూర్ణామార్కెట్, జనవరి 15(ఆంధ్రప్రభ): శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయం, జగదంబ ధరి అంబికాబాగ్‌లో బుధవారం గోశాలలో గోవులకు గోపుజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ తిరుపతిరావు, దేవాలయఅర్చకులు బాలు స్వామి, భక్తులు పాల్గొన్నారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511413 | ముధునూరి పి వర్మ | తండ్రి ముధునూరి | 58-3-2, సదరం రామునాయుడు కాలనీ, గోవర్ధన్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట, విశాఖపట్నం (అర్బన్), మర్రిపాలెం, విశాఖ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -530018 | 08-05-2024 | 147,973.80 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**